క్లుప్తంగా

ముందస్తుగా పన్ను చెల్లిస్తే 5 శాతం రాయితీ

గుడివాడటౌన్: పురపాలక సంఘ పరిధిలో 2023–24 ఆర్థిక సంవత్సరానికి చెల్లించాల్సిన ఇంటిపన్ను, ఖాళీస్థలాల పన్ను, నీటిపన్నును ఈ నెల 30వ తేదీ లోగా చెల్లిస్తే ఐదు శాతం రాయితీ ఇస్తామని మునిసిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. 30వ తేదీలోగా పన్నులు చెల్లించి రాయితీ పొందాలని పేర్కొన్నారు.

టెన్త్ పరీక్ష కేంద్రాల పరిశీలన



కోసూరు(మొవ్వ): మొవ్వ మండలంలోని పదో తరగతి పరీక్షలు జరుగుతున్న ఏడు పరీక్ష కేంద్రాలను పామర్రు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.వెంకటనారాయణ గురువారం పరిశీలించారు. ఆయా కేంద్రాల వద్ద నియమించిన సచివా లయ మహిళా పోలీస్, కానిస్టేబుల్స్ నుంచి వివరాలను సేకరించారు. మండలంలోని గురువారం జరిగిన హిందీ పరీక్షకు 578 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా నలుగురు గైర్హాజరయ్యారని ఎంఈఓ ఎస్.శివ శంకరరావు తెలిపారు.

చురుగ్గా రేషన్ పంపిణీ



పామర్రు: మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికీ రేషన్ పంపిణీ కార్యక్రమం చురుగ్గా జరుగుతోంది. మండలంలోని 25 గ్రామాల్లో రైస్ కార్డు లబ్ధిదారులు 17,558 మంది ఉన్నారు. ఈ నెల 15వ తేదీలోగా వారికి రేషన్ సరుకులు పంపిణీచేయాల్సి ఉంది. మండలం లో ఇప్పటి వరకు 30 శాతం వరకు రేషన్ సరుకుల పంపిణీ పూర్తయిందని పీడీఎస్ అధికారి వెంకటేశ్వరరావు గురువారం తెలిపారు. రేషన్ పంపిణీని రెవెన్యూ అధికారులు పూర్ణప్రసాద్, రామ్‌లక్ష్మణ్, సిరాజుద్దీన్, ఆంజనేయులు తదితరులు పర్యవేక్షించారు.

ముమ్మరంగా ఉపాధి పనులు



పామర్రు: మండలంలో ఉపాధి హామీ పథకం పనులు చురుగ్గా జరుగుతున్నాయని ఎన్ఆర్ ఈజీఎస్ ఏపీఓ పోలురాజు తెలిపారు. నిమ్మ లూరు, కురుమద్దాలి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన గురువారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిమ్మలూరు గ్రామంలో చెరువులో పూడికతీత పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ పనులను నాణ్యతా ప్రమాణాలు, కచ్చితమైన కొలతలతో చేయాలన్నారు. కురుమద్దాలి, పామర్రు తదితర గ్రామాల్లో పంటబోదెల్లో పూడికతీత పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఫీల్డు అసిస్టెంట్, మేట్లు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రం వద్ద తెరల ఏర్పాటు



కై కలూరు(కలిదిండి): పదో తరగతి పరీక్ష కేంద్రం వద్ద మాస్ కాపీయింగ్ జరగకుండా పోలీసులు స్వచ్ఛందంగా తెరలను ఏర్పాటు చేశారు. కలిదిండి మండలం కోరుకొల్లు హై స్కూల్ సెంటర్‌లో పదో తరగతి పరీక్ష కేంద్రం ఏర్పాటుచేశారు. ఇక్కడ పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో మాస్ కాపీయింగ్ జరిగే అవ కాశం ఉందని భావించిన ఎస్ఐ మణికుమార్ సిబ్బందితో కలిసి గురువారం తెరలను ఏర్పాటు చేశారు. దీనిపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

వైభవంగా విశ్వేశ్వరుని కల్యాణం



ముదినేపల్లి రూరల్: మండలంలోని వడాలి శ్రీగంగాఅన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆల యంలో స్వామివారి దివ్య కల్యాణమహో త్సవం గురువారం రాత్రి అంగరంగ వైభవం గా జరిగింది. ఆలయ ఆవరణలోని కల్యాణ మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్ర హాలను ఉంచి అర్చకులు ప్రత్యేక పూజలు చేసి, మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ కల్యాణతంతు నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరవగా, ఆలయ ఈఓ శింగనపల్లి శ్రీని వాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో సరికొత్త చరిత్ర

కైకలూరు ఎమ్మెల్యే డీఎన్నార్



తాడినాడ గ్రామంలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కై కలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రంలో ప్రారంభమైన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం సరికొత్త చరిత్ర సృష్టిస్తుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. ఈ పథకాన్ని కై కలూరు నియోజకవర్గం లోని భుజబలపట్నం, తాడినాడ గ్రామాల్లో గురు వారం అట్టహాసంగా ప్రారంభించారు. గ్రామ ప్రజ లకు డాక్టర్లు పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు. భుజబలపట్నంలో మొబైల్ మెడికల్ యూనిట్ (104 సేవ)ను ఫ్యామిలీ డాక్టర్‌తో కలిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం మంచానికే పరిమితమైన రోగులకు సైతం ఇంటి వద్దే వైద్య సేవలు అందిస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 1,059 ప్రొసీజర్స్ ఉంటే నేడు సీఎం వైఎస్ జగన్ వాటిని 3,255కు పెంచారని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లలో ఒకరు 104 వాహనం ద్వారా వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను సందర్శిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బొర్రా సత్యవతి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, సర్పంచ్‌లు గురజాల రామతులసి, తాడి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు జహీర్, కనక దుర్గారాణి, కోఆప్షన్ సభ్యుడు సోమల శ్యామ్‌సుందర్, ఎంపీటీసీ సభ్యుడు పెనుమత్స సూర్యనారాయణరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు సాగి చిన్నబ్బాయి రాజు, వైద్యులు ప్రసాద్, కిరణ్ పాల్గొన్నారు.

సీఎం దూరదృష్టికి ఫ్యామిలీ డాక్టర్ నిదర్శనం

మండవల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దూరదృష్టికి ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నిదర్శనమని ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ (రాము) పేర్కొన్నారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం గన్నవారం సచివాలయంలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ వైద్య సేవలు అందుబాటులో ఉంచి, ప్రజలను ఆరోగ్యవంతులుగా చేయడమే సీఎం ఆశయమని చెప్పారు. గ్రామానికి వైద్యులు వచ్చి ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు అందజేసి ఆరోగ్యాన్ని కనిపెట్టుకుని చూస్తారని తెలిపారు. జెడ్పీటీసీ సభ్యులు ముంగర విజయనిర్మల, మల్లికార్జునరావు, గుమ్మడి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు గుడివాడ శ్రీదేవి, బేతపూడి యేసోబురాజులు, గుడివాడ తమ్మస్వామి, మెండా సురేష్, పీహెచ్‌సీ డాక్టర్లు ఎం.అనీల, సుమ, సీహెచ్‌ఓ సీహెచ్ శ్రీనివాసరావు, కార్యదర్శి పి.దయామణి, వైద్య సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం



వైవాకలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీపీ

ముదినేపల్లి రూరల్: గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. మండలంలోని వైవాకలో ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు ఇంటి వద్ద అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. వైద్యం అందక పేదలు ఇబ్బందులు పడరాదనే ధ్యేయంతో ఈ పథకాన్ని అమలులోకి తెచ్చినట్లు చెప్పారు. వైద్య సేవలతో పాటు మందులు సైతం ఉచితంగా అందిస్తారన్నారు. స్థానిక ఆరోగ్య ఉపకేంద్రంలో రికార్డులు పరిశీలించి సిబ్బంది తగిన సూచనలు చేశారు. సర్పంచ్ నున్న పద్మావతి, ఉప సర్పంచ్ కుర్మా సామియేలు, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నాయకులు ఈడే వెంకటేశ్వరరావు, నున్న కనకరాజు, బందెల ప్రభాకర్, నేతల ప్రవీణ్, దాసి సాదు, బాలసుందరం, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ లక్ష్యం.. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్

జుఝవరం(పామర్రు): ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగానే ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని పమిడిముక్కల ఎంపీపీ కాసాని వేదసుప్రజ అన్నారు. మండలంలోని మంటాడలో డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ వద్ద ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సర్పంచ్ నందమూడి వీరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు మేరుగ లక్ష్మితో కలిసి ఎంపీపీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజలకు ఇంటి వద్దనే వైద్య సేవలు అందించాలన్నదే ఫ్యామిలీ డాక్టర్ లక్ష్యమన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు వారి ఇంటి వద్దనే ప్రభుత్వ డాక్టర్లతో ఉచిత సేవలు అందించడం శుభ పరిణామమని రెడ్డిక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కంభపు రాంబాబు అన్నారు. వైఎస్సార్ సీపీ నాయకుడు యేనుగ మస్తాన్‌రావు, హెల్త్ అసిస్టెంట్ రమణ మూర్తి, మెడికల్ ఆఫీసర్లు మేరుగ బాలాజీ, మమతశ్రీ తదితరులు పాల్గొన్నారు.



గన్నవరం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీరామదుర్గాప్రసాద్



మంటాడలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ వేద సుప్రజ



ఫ్యామిలీ డాక్టర్‌కార్యక్రమంలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

11న ఆలయాల భూములకు కౌలు వేలం

పామర్రు: దేవదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న కురుమద్దాలి, ఉరు టూరు గ్రామాల్లోని ఆలయ భూములకు ఈ నెల 11వ తేదీన కౌలు వేలం నిర్వహిస్తామని ఆలయ అధికారి కె.వెంకటరెడ్డి గురువారం తెలిపారు. కురుమద్దాలి గ్రామంలోని చెన్న కేశవ స్వామి దేవస్థానానికి రీసర్వే నంబరు 123/1లో 2.16 ఎకరాలు, రీ సర్వే నంబరు 131లో 3.90 ఎకరాలు, రీ సర్వే నంబరు 131లో 1.95 ఎకరాలు, రీసర్వే నంబరు 131లో 1.95 ఎకరాలు, రీ సర్వే నంబరు 326లో 1.36 ఎకరాలు, రీ సర్వే నంబరులో 71లో 0.23 ఎకరాల మాగాణి భూములకు మూడేళ్ల కాలపరిమితి (2023–24 నుంచి 2025–26 వరకు)లో వ్యవసాయం చేసేం దుకు 11వ తేదీ ఉదయం 11 గంటలకు స్థానిక ఆలయంలో కౌలు వేలం నిర్వహి స్తామని పేర్కొన్నారు. ఉరుటూరు గ్రామం లోని సీతారామస్వామి వారి దేవస్థానానికి రీ సర్వేనంబరు 169/5లో 0.45 ఎకరాలు, రీ సర్వే నంబరు 40/1బీ, 73/2లలోని 1.62 ఎకరాలు, రీ సర్వే నంబరు 110/2, 268/2,3,5,9లలో 0.99 ఎకరాల మాగాణి భూమికి కూడా మూడేళ్ల కాల పరిమితికి అదే రోజు మధ్యాహ్నం మూడు గంటలకు ఆల యంలో కౌలు వేలం నిర్వహిస్తామని వివరిం చారు. ఆసక్తి గల వారు రూ.10 వేల ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని సూచించారు. హెచ్చు పాటదారు వేలం ముగిసిన వెంటనే తొలి ఏడాది కౌలు చెల్లిం చాలని తెలిపారు. మిగిలిన రెండేళ్లకు సంబం ధించి ఏటా మే 31వ తేదీ లోగా కౌలు చెల్లిం చాలని సూచించారు.

గ్రామసభలకు హాజరుకావాలి

ముదినేపల్లి రూరల్: మండలంలోని గ్రామ సచివాలయాల పరిధిలో ఈ నెలలో నిర్వ హించబోయే గ్రామ సభలకు అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరుకావాలని ఎంపీడీఓ పి.మల్లీశ్వరి సూచించారు. ఈ మేరకు గ్రామ సచివాలయాల కార్యదర్శులకు గురువారం ఆదేశాలు జారీ చేశారు. ప్రతి వలంటీరు తన పరిధిలోని 50 కుటుంబాలకు గ్రామసభల ఆవశ్యకతను తెలియజేసి ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒకరైన విధిగా గ్రామసభలకు హాజరయ్యేలా చూడాలని కార్యదర్శులను ఆదేశించారు. ఈ గ్రామసభల వల్ల స్థానిక సమస్యలు పరిష్కరించుకునేందుకు అవ కాశం ఉటుందని, ప్రజలు సైతం పాల్గొనాలని కోరారు.

ప్రభుత్వ ప్రగతిని వివరించడమే లక్ష్యం

ఎమ్మెల్యే డీఎన్నార్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: వైఎస్సార్ సీపీ పాలనకు, గత టీడీపీ సర్కార్‌కు ఉన్న తేడాను ప్రజలకు చెప్పడమే 'జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. శుక్రవారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహించే ఈ కార్యక్రమం నిమిత్తం కై కలూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండల ఇన్‌చార్జిలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ సుపరిపాలనను క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వివరించిన తర్వాత పీపుల్స్ సర్వేలో భాగంగా ప్రతి ఇంట్లోనూ ఐదు ప్రశ్నలకు వారు చెప్పిన సమాధానాలను ప్రజామద్దతు పుస్తకంలో నమోదు చేయాలన్నారు. తర్వాత ఫోన్ నంబర్ 82960 82960కు మిస్డ్‌కాల్ ఇస్తే సీఎం జగన్ సందేశం ఐవీఆర్ఎస్ ద్వారా వస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు నేరుగా సీఎంతో మాట్లాడే అవకాశం లభిస్తుందన్నారు. అనంతరం ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమ వివరాలను కన్వీనర్లు, గృహసారథులకు వివరించారు. కార్యక్రమ పోస్టర్‌ను విడుదల చేసి, నాయకులకు కిట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జగనన్నే మా భవిష్యత్తు మండల ఇన్‌చార్జిలు అడవి కృష్ణ, పెద్దిరెడ్డి శ్రీరామదుర్గా ప్రసాద్, తిరుమాని రమేష్, మోట్రూ ఏసుబాబు, కలిదిండి, ముదినేపల్లి ఎంపీపీలు చందన ఉమామహేశ్వరరావు, రామిశెట్టి సత్యనారాయణ, కైకలూరు, మండవల్లి మండలా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు భట్రాజు శివాజీ, గుమ్మడి వెంకటేశ్వరరావు, కైకలూరు, మండవల్లి వైస్ ఎంపీపీలు మహమ్మద్ జహీర్, ఆది విష్ణు, పలువురు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో ఎమ్మెల్యే పర్యటన

కైకలూరు: నియోజకవర్గంలో గురువారం జరిగిన వివిధ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పాల్గొన్నారు. కలిదిండి మండలం తాడినాడలో పూర్తయిన నూతన తాగునీటి చెరువు వద్ద పూజ చేశారు. ఆటపాకలో పాతరామాలయం వద్ద రూ.22 లక్షలతో చేపట్టిన కమ్యూనిటీహాలు నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. కై కలూరు తహసీల్దారు కార్యాలయ భవన నిర్మాణ పనులను తహసీల్దారు బి.మురళీకృష్ణతో కలసి పరిశీలించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బొర్రా సత్యవతి, వైస్ ఎంపీపీ కనకదుర్గారాణి, తాడినాడ సర్పంచ్ గండికోట ఏసుబాబు, పంచాయతీరాజ్ డీఈఈ సురేష్, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక పూజలు



గుడివాడ టౌన్: స్థానిక నీలామహల్ రోడ్డులోని 11వ వార్డు ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీరామనవమి పందిరిలో గురువారం సరస్వతీదేవికి సామూహిక పూజలను ఘనంగా నిర్వహించారు. వేద పండితులు చలమలచర్ల మురళీకృష్ణమాచార్యులు, కోమండూరి చక్రవర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో 100 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

మాట తప్పని నేత వైఎస్ జగన్

పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్



వీరబాయమ్మ సమస్య తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

నిడుమోలు(మొవ్వ): ఇచ్చిన మాట తప్పని నాయకుడిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. మొవ్వ మండలం నిడుమోలు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గురువారం నిర్వహించారు. ఎస్సీ కాలనీలో గడప గడపకూ వెళ్లి తమ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాల అమలుతీరుపై ప్రతి ఒక్కరినీ అడిగి తెలుసుకున్నారు. తాను ఎంతో కాలంగా మంచానికే పరిమితమయ్యానని, ఏడేళ్లుగా ప్రయత్నిస్తున్నా దివ్యాంగ పింఛన్ రావడం లేదంటూ స్థానిక మహిళ చిన్నం వీరబాయమ్మ ఎమ్మెల్యే ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడి, సదరన్ సర్టిఫికెట్, పింఛన్ ఇప్పించే బాధ్యత తనదని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆమెకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహా నికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంటే ఒక నమ్మకమని, కరోనా కష్ట కాలంలో కూడా ఇచ్చిన ప్రతి హామీని అమలుచేశారని గుర్తుచేశారు. కాలనీలో తాగు నీటి సమస్య, అంతర్గత రహదారుల నిర్మాణాన్ని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎంపీపీ కొండేటి ఇందిర, జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, సర్పంచ్ కొమరగిరి అంజలి, పార్టీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, పీఏసీఎస్ చైర్మన్ పుట్టి రామకృష్ణ, మాజీ సర్పంచ్ చిన్నం రత్నాబాయి, గొరిపర్తి వెంకటేశ్వరరావు, వరి గంజి నిరంజనరావు, ఏనుగు మోహనరావు, తాతా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల్లో ఐకమత్యం ముఖ్యం



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

గుడివాడ టౌన్: ప్రభుత్వ ఉద్యోగులు ఐకమత్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గొరిపర్తి వెంకటేశ్వరరావు సూచించారు. స్థానిక జి.వి.పూర్ణచంద్రరావు ఫంక్షన్ హాలులో యూనియన్ డివిజన్ స్థాయి సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వంతో అనుకూలంగా ఉండి మన బాధ్యతలు నిర్వహించడంతోపాటు హక్కులను కూడా సాధించుకోవాలన్నారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో డివిజన్ అధ్యక్షుడిగా ఎల్.రామ్మోహనరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.వి.వి.ఆంజనేయులు, కార్యదర్శిగా టి.మోహనరావు ఎన్నికయ్యారు. కృష్ణాజిల్లా ప్రాంతీయ శాఖ కార్యదర్శి జి.కమలాకర రావు, జిల్లా నాయకులు ఎల్.వెంకటేశ్వరరావు, రెడ్డి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొండలమ్మ సన్నిధిలో చండీహోమం



పూర్ణాహుతి సమర్పిస్తున్న దృశ్యం

గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం గ్రామంలో కొలువైన శ్రీ కొండలమ్మ ఆలయ ప్రాంగణంలో గురువారం చండీహోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈఓ సురేష్, చైర్మన్ శేషం గోపి ఆధ్వర్యంలో పౌర్ణమిని పురస్కరించుకుని అమ్మవారి భక్తుల సర్వ శ్రేయస్సు, ఆయురారోగ్యా ఐశ్వర్య అభివృద్ధి కోసం ఈ హోమాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గుడివాడ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఆలయ కమిటీ ధర్మకర్తలు, ఆలయ అర్చకుడు శరత్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

కోరుకొల్లులో గడప గడపకు మన ప్రభుత్వం

కైకలూరు(కలిదిండి): రాష్ట్రంలో సుపరిపాలనకు చిరునామాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) పేర్కొన్నారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కలిదిండి మండలంలోని కోరుకొల్లులో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తొలుత జగనన్న హౌసింగ్ కాలనీలో విద్యుత్ లైట్లను ఎమ్మెల్యే డీఎన్నార్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. విద్యుత్ ఏఈ మల్లికార్జునరావును సన్మానించారు. అనంతరం గడప గడపకూ వెళ్లి మూడున్నరేళ్లలో ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన కుటుంబాలకు సంక్షేమ కరపత్రాలను పంపిణీ చేశారు. కోరుకొల్లు గ్రామానికి గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.40 లక్షలు నిధులు అభివృద్ధి పనులకు కేటాయించామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, జెట్పీటీసీ సభ్యురాలు బొర్రా సత్యవతి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు తిరుమాని రమేష్, వైస్ ఎంపీపీలు కనకదుర్గారాణి, నాగలక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షుడు అంకెం నరసయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పీఏసీఎస్ అధ్యక్షులు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నేటి పర్యటన ఇలా..

కై కలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) శుక్రవారం నియోజకవర్గంలో పర్యటిస్తారు. ఉదయం 8 గంటలకు కైకలూరు–3 సచివాలయ పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని రాష్ట్ర కన్వీనర్ పుత్తా ప్రతాప్‌రెడ్డి, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు మాదు శివరామకృష్ణలతో కలిసి ప్రారంభిస్తారు. ఉదయం 9 గంటలకు మండవల్లి, పది గంటలకు ముదినేపల్లి మండలం గురజ,11 గంటలకు కలిదిండి–1 సచివాలయంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు గుడ్ ఫ్రైడే సందర్భంగా మండవల్లి నుంచి భైరవపట్నం వరకు జరిగే శిలువ యాత్రలో పాల్గొంటారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి కోరుకొల్లులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారు. రాత్రి ఎనిమిది గంటలకు కై కలూరు కొత్తపేటలో చిన్న మసీదు వద్ద జరిగే ఇఫ్తార్ విందులో పాల్గొంటానన్నారు.

9న ప్రభుత్వాస్పత్రిలో లిఫ్ట్ ప్రారంభం



గుడివాడటౌన్ : స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగుల కోసం ఏర్పాటు చేసిన లిఫ్ట్ ప్రారంభానికి సిద్ధమైంది. ఈ నెల తొమ్మిదో తేదీన బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చేతుల మీదుగా ఈ లిఫ్ట్‌ను ప్రారంభిస్తామని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఇందిరాదేవి గురువారం తెలిపారు. నాలుగు అంతస్తుల భవనంలో లిఫ్ట్ లేకపోవడంతో వృద్ధులు, రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎంపీ బాలశౌరి స్పందించి లిఫ్ట్ ఏర్పాటుకు పార్లమెంట్ నిధులు రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఎంపీ చొరవతో కెనరా బ్యాంక్ సేవా నిధుల రూ.25 లక్షలు మంజూరయ్యాయి. రూ.35 లక్షలతో నిర్మించిన ఈ లిఫ్ట్ రోగులకు ఉపయోగకరంగా ఉంటుందని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఇందిరాదేవి తెలిపారు.

దాతల సహకారంతో భక్తులకు అన్నదానం

పామర్రు: స్థానిక సాయినగర్‌లోని శ్రీ షిర్డీ సాయి ఆలయంలో చైత్రమాసం పౌర్ణమిని పురస్కరించుకుని గురువారం విశేష పూజలు నిర్వహించారు. తొలుత బాబాకు పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్న దాత చంద్ర వెంకయ్య చౌదరి, జ్యోతి దంపతుల కుమార్తు కృష్ణ సాయి శ్రీరామ చౌదరి సౌజన్యం సుమారు 400 మందికి అన్న సంతర్పణ చేశారు. ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త తమ్మా వినోద్, ఆలయ కమిటీసభ్యులు బొమ్మారెడ్డి రామకృష్ణారెడ్డి, శర్మ పాల్గొన్నారు.